క్లుప్తంగా

నాబార్డ్ పనుల పరిశీలన



పనుల నాణ్యతను పరిశీలిస్తున్న క్వాలిటీ కంట్రోల్ డీఈ కర్రెన్న

సోమల: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నాబార్డు నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను సమగ్ర శిక్ష క్వాలిటీ కంట్రోల్ కర్నూలు డీఈ కర్రెన్న ఆదివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నాబార్డ్ నిధులు రూ.32.32లక్షలతో పాఠశాలలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. ఈ పనులు పూర్తి కావస్తున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో పనులు ఎలా జరిగాయి.. నాణ్యతతో చేశారా? లేదా అన్న విషయాలను పరిశీలించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ వెంకటేశ్వర్లు, శేషాద్రి రెడ్డి పాల్గొన్నారు.

భగవద్గీతను పఠించాలి

గంగవరం: భగవద్గీతను ప్రతి ఒక్కరూ పఠించాలని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి సభ్యులు పేర్కొన్నారు. హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని నల్లసానిపల్లె, నడింపల్లెలో ఇంటింటా భగవద్గీత ప్రచారం చేశారు. కర్మయోగి విశిష్టత, త్రైత సిద్ధాంత జ్ఞానం గురించి తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు భాస్కర్, ధనుంజయ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బాట గంగమ్మ జాతర



అమ్మవారి సేవలో ఎమ్మెల్యే వెంకటేగౌడ

పలమనేరు: మండలంలోని కల్లాడు, మారుమూరు గ్రామాల్లో ఆదివారం బాట గంగమ్మ జాతర వైభవంగా జరిగింది. గ్రామస్తులు అమ్మవారికి పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడ, సర్పంచ్‌ల సంఘ మండల అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, నాయకులు అమరనాథరెడ్డి, మునిరత్నం పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

బంగారుపాళెం: మండల కేంద్రంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు మురళీకృష్ణ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్, చెన్నై శంకర్ నేత్రాలయ సంయుక్తంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం

పుంగనూరు: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సొంత నియోజకవర్గమైన పుంగనూరులో సంబరాలు మిన్నంటాయి. మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, పార్టీ మైనారిటీ సెల్ రాయలసీమ జిల్లాల ఇన్‌చార్జి ఫక్రుద్దీన్‌షరీఫ్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండా ఎగుర వేసి, కేక్ కట్ చేసి, సంబరాలు చేసుకున్నారు. వైఎస్సార్ సీపీ జిందాబాద్ ...పెద్దిరెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలు చేసి, బాణసంచా పేల్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు నాగేంద్ర, లలిత, కౌన్సిలర్లు పూల త్యాగరాజు, కిజర్‌ఖాన్, భారతి, నాయకులు జయకృష్ణ, కొండవీటి నరేష్, రాజేష్, సురేష్, రమణ, సలామత్ పాల్గొన్నారు.

సదుంలో..

సదుం: మండల కేంద్రంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. దివంగత నేత వైఎస్సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. సచివాలయాల మండల కన్వీనర్ ప్రకాష్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, కృష్టారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ శివారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, సర్పంచ్‌లు ఉషారాణి, హనుమంతరెడ్డి, నాయకులు బాబురెడ్డి, ఖాజాపీర్, ఇందాద్, షబ్బీర్, ఆనందరెడ్డి, శివ పాల్గొన్నారు.



సదుం: కేక్ కట్ చేస్తున్న పెద్దిరెడ్డి

పులిచెర్లలో..

పులిచెర్ల(కల్లూరు): వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం కల్లూరు నాలుగు రోడ్ల కూడలిలో ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాణ సంచా పేల్చి, కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, నాథమునిరెడ్డి, విరూపాక్షి జయచంద్రారెడ్డి, ఎన్ఎస్ రెడ్డి ప్రకాష్, ముర్వత్ బాషా, పోకల చంద్ర, చంద్రశేఖరరెడ్డి, షుకూర్, రెడ్డి అహమ్మద్, రాయల్ మోహన్, సైపుల్లా, సౌకత్‌అలీ, రాజమూర్తి, ఆనంద, ప్రభాకర్, సంతోష్, సాజిద్, గోవర్ధన్, లక్ష్మయ్య, గంగయ్య ,రవి తదితరులు పాల్గొన్నారు.

సోమలలో..

సోమల: మండలకేంద్రంలోని బస్టాండ్‌లో ఆదివారం వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సయ్యద్ బాషా, జేసీఎస్ మండల కన్వీనర్ రాశెట్టి మధు, జిల్లా అనుబంధ విభాగాల ప్రధాన కార్యదర్శులు వేముల హరినాథ్, ఐలా సూరి, సరస్వతమ్మ, గౌస్‌పీర్, మాజీ సర్పంచ్ శ్రీరాములు, ఎంపీటీసీ మాజీ సభ్యులు రమణయ్య, రంగనాయకులు, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ చక్రపాణి పాల్గొన్నారు.

పలమనేరులో..

పలమనేరు: పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఆ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఆయన పార్టీ నాయకులతో కలసి జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలందుతున్నాయని తెలిపారు. వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీని ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్ రెడ్డి, పట్టణ కన్వీనర్ జాఫర్, రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ, మాజీ కన్వీనర్ మండీసుధ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



పలమనేరు: కేక్ కటింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే వెంకటేగౌడ, నాయకులు

పెద్దపంజాణిలో..

పెద్దపంజాణి: మండల కేంద్రంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ మండల కన్వీనర్ బాగారెడ్డి అధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. 12 ఏళ్లుగా పార్టీ ఎన్నో సవాళ్లను అధిగమించి ప్రజల ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజారంజక పాలన సాగిస్తోందని ఎంపీపీ రెడ్డెప్ప, పార్టీ మండల కన్వీనర్ బాగారెడ్డి తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జీడీ బాబు, సింగిల్‌విండో చైర్మన్ ఓబుల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మోహన్‌రెడ్డి, గురుమూర్తి, సర్పంచ్‌లు సుబ్రమణ్యం రెడ్డి, రవికుమార్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.









పుంగనూరులో కేక్ కట్ చేస్తున్న నాగభూషణం, అలీమ్‌బాషా తదితరులు, పులిచెర్ల: కల్లూరులో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, సోమల: వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు, పెద్దపంజాణి: కేక్ కట్ చేస్తున్న రెడ్డెప్ప, బాగారెడ్డి

దేవాలయానికి దారి వసతి కల్పించండి



రోడ్డుపై బైఠాయించి ధర్నా చేస్తున్న జవునపల్లె వాసులు

వి.కోట: మండలంలోని జవునపల్లె సమీపంలోని పురాతన ఎల్లమాంబ దేవాలయానికి ఎక్స్‌ప్రెస్స్ హైవే మీదుగా దారి వసతి కల్పించాలని కోరుతూ ఆదివారం గ్రామస్తులు ధర్నా చేశారు. జవునపల్లి గ్రామానికి, దేవాలయానికి మధ్య ఇటీవల మైసూర్, చెన్నై ఎక్స్‌ప్రెస్స్ హైవే పనులు జోరుగా సాగుతున్నాయి. రోడ్డు ఎత్తుగా రావడంతో ఆలయానికి వెళ్లడానికి దారి లేక ఇబ్బందికరంగా మారింది. దీంతో గ్రామస్తులంతా కలిసి ఆలయానికి రోడ్డు హైవే నుంచి దారి వదలాలని డిమాండ్ చేశారు. ఆదివారం రోడ్డు పనులు చేయడానికి వచ్చిన వాహనాలను అడ్డగించారు. అధికారులు స్పందించి, రోడ్డు పనులు ప్రారంభించక మునుపే ఈ విషయాన్ని తమ దృష్టికి తెచ్చి ఉంటే కల్వర్టు వేసేవారని పనులు ప్రారంభమైన సమయంలో కుదరదని తెలిపారు. అయినప్పటికీ దారి వదలాల్సిందేనని భీష్మించుకుని ధర్నా చేశారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు

గంగవరం: ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి కారు ఢీకొన్న ఘటనలో వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ సుధాకర్‌రెడ్డి కథనం మేరకు.. కర్ణాటక రాష్ట్రం బైరకూరు గ్రామానికి చెందిన శ్రీనివాసులుశెట్టి(70), ఆయన తమ్ముడి కుమారుడు యువరాజు(22) ఇద్దరు ద్విచక్ర వాహనంలో మండలంలోని ఆలకుప్పానికి బయలు దేరారు. ఆలకుప్పం గ్రామానికి సమీపంలోకి రాగా బెంగళూరు నుంచి చెన్నైకి వెళుతున్న కారు ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచిఢీ. ఈ ప్రమాదంలో వెనుక కూర్చున్న శ్రీనివాసులుశెట్టికి తీవ్రగాయాలు కాగా, యువరాజుకి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులకు చికిత్స నిమిత్తం పలమనేరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వృద్ధుడి పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కోలారు మెడికల్ కళాశాలకు రెఫర్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విశ్రాంత్ర డీఎంహెచ్ఓ చంద్రశేఖర్ మృతి తీరని లోటు



చంద్రశేఖర్‌కు నివాళులర్పిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

రొంపిచెర్ల: వైఎస్సార్ కడప జిల్లా విశ్రాంత్ర డీఎంహెచ్ఓ చంద్రశేఖర్ మృతి పేదలకు తీరని లోటని రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. మంత్రి ఆదివారం గానుగచింతకు చేరుకుని చంద్రశేఖర్ మృతదేహానికి పూలమాలలు నివాళులర్పించారు. మంత్రి మాట్లాడుతూ చంద్రశేఖర్ చిత్తూరు, వైఎస్సార్ కడప జిల్లాల్లో పేదలకు వైద్య సేవలు అందించి, మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని కుటుంబానికి తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. అలాగే రొంపిచెర్ల, జెడ్పీటీసీ సభ్యులు రెడ్డీశ్వర్ రెడ్డి, మురళీధర్, నాయకులు చెంచురెడ్డి, ఇబ్రహీంఖాన్, కోటా వెంకటరమణ, విజయశేఖర్, సురేంద్రనాయుడు, మధుమోహన్‌నాయుడు, నూలు రెడ్డెప్ప, బాబు, శ్రీనాథనాయుడు, యుగంధర్‌రెడ్డి, మురళి తదితరులు చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం







కుప్పం: బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బారికేడ్లు, పులిచెర్ల: అధికారులతో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్యాంప్రసాద్‌రెడ్డి, పలమనేరు: రిసెప్షన్ సెంటర్‌లో ఏర్పాట్లు పరిశీలిస్తున్న డీఆర్వో రాజశేఖర్

-ఏర్పాట్లు పూర్తి చేసినా యంత్రాంగం

కుప్పం: నియోజకవర్గంలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అధికారులు ఆదివారం సర్వం సిద్ధం చేశారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో పట్టభద్రులు, ఉపాధ్యాయులకు వేర్వేరుగా పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. కుప్పం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పట్టభద్రుల నియోజకవర్గానికి ఓటింగ్‌కు 4 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటింగ్‌కు రెండు గదులను ఏర్పాటు చేశారు. ఓటర్ల సౌకర్యార్థం క్యూలు, బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఆదివారం నాలుగు మండలాల్లో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సిబ్బంది, సామగ్రి ప్రత్యేక వాహనాల ద్వారా పోలింగ్ కేంద్రాలకు తరలించారు. కుప్పంలోని పట్టభద్రుల ఓటర్లు 3,224 మంది, ఉపాధ్యాయ ఓటర్లు 276 మందికి గానూ 6 బూత్‌లు, గుడుపల్లె పట్టభద్రుల ఓటర్లు 1,067 మంది, ఉపాధ్యాయ ఓటర్లు 76 మందికి గాను 2 బూత్‌లు, శాంతిపురంలో పట్టభద్రుల ఓటర్లు 1,353 మంది, ఉపాధ్యాయ ఓటర్లు 67 మందికి 3, రామకుప్పంలో పట్టభద్రుల ఓటర్లు 1,420 మంది, ఉపాధ్యాయ ఓటర్లు 42 మందికి గాను 4 పోలింగ్ బూత్‌ల్లో ఎమ్మెల్సీ ఓటింగ్ జరగనుంది. పోలింగ్ బూత్‌ల వద్ద సీసీ కెమెరాలను అమర్చారు.

వి.కోటలో..

వి.కోట: పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. పోలింగ్ కేంద్రంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఎన్నికల అధికారి శివయ్య తెలిపారు. వి.కోట మండలంలో పట్టభద్రుల ఓటర్లు 1,703 మంది, ఉపాధ్యాయఓటర్లు 134 మంది ఉన్నట్లు ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రంలో విద్యుత్, మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేశామని చెప్పారు.



కుప్పం: పోలింగ్ సామగ్రితో బూత్ కేంద్రాల వద్దకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది

పుంగనూరులో..

పుంగనూరు: ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని బసవరాజ హైస్కూల్‌లో మూడు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పట్టభద్రుల పోలింగ్‌కు రెండు కేంద్రాలు, ఉపాధ్యాయులకు ఒక కేంద్రం ఏర్పాటు చేశారు. పట్టభద్రులు 2,839 మంది, ఉపాధ్యాయులు 297 మంది ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డి, తహసీల్దార్ సీతారామన్, సీఐ మధుసూదన్‌రెడ్డి పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారు.

ఏర్పాట్ల పరిశీలన

సోమల: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు చేసిన ఏర్పాట్లను రెవెన్యూ, పోలీస్, పంచాయతీ సిబ్బంది ఆదివారం సాయంత్రం పరిశీలించారు. తహసీల్దార్ మాట్లాడుతూ పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉపాధ్యాయ ఓటర్లు 61 మంది, పట్టభద్రుల ఓటర్లు 1163 మంది ఓటు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. ఎంపీడీఓ నాగరాజ, ఎస్ఐ లోకేష్, వీ ఆర్వో శ్రీజ, కార్యదర్శి సుధాకర్‌కుమార్ పా ల్గొన్నారు.

రొంపిచెర్లలో ఏర్పాట్లు పూర్తి

రొంపిచెర్ల: ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలో 35 మంది ఉపాధ్యాయ ఓటర్లు, 1,028 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారు. వీరందరూ ఓటు హక్కును వినియోగించుకునేందుకు రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆదివారం సాయంత్రం ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. కేంద్రంలో 144 సెక్షన్ అమలులో ఉంటుంది.

సదుంలో..

సదుం: మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తహసీల్దార్ చంద్రశేఖర్ ఆదివారం తెలిపారు. పట్టభద్రులు 1,293 మంది, టీచర్లు 57 మంది ఓటహక్కు వినియోగించుకోనున్నట్లు చెప్పారు. జెడ్పీ హైస్కూలులో 2 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.

పులిచెర్లలో..

పులిచెర్ల(కల్లూరు): ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు తహసీల్దార్ అమరనాథ్, ఎంపీడీఓ సుగుణమ్మ తెలిపారు. పులిచెర్ల హైస్కూల్లో ఏర్పాటు చేసిన మూడు బూత్‌ల్లో రెండు పట్ట భద్రులకు, ఒకటి ఉపాధ్యాయ ఓటర్ల కోసమని తెలిపారు. మండలంలో 1,824 మంది పట్ట భద్రులు, 47మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

గంగవరంలో..

గంగవరం: ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మండలంలో 1,209 మంది పట్టభ ద్రుల ఓటర్లు, 114 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉ న్నారు. వీరందరూ గంగవరం జెడ్పీ హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేయనున్నారు. పట్టభద్రుల కోసం రెండు పోలింగ్ బూత్‌లు, ఉపాధ్యాయ ఓటర్లకు ఒక పోలింగ్ బూత్ ఏర్పాటు చేశారు. ఉద యం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుందని ఎంపీడీఓ శివప్రసాద్ తెలిపారు.

ఎన్నికల సామగ్రి పరిశీలన

పలమనేరు: ఎమ్మెల్సీ సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని డీఆర్వో రాజశేఖర్ ఆదివారం పరిశీలించారు. పాలిటెక్నిక్ కళాశాల వద్ద రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఆయన ఎన్నికలకు సంబంధించి బ్యాలెట్ పేపర్లు, బాక్సులు సక్రమంగా అందాయా? లేదా అని సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. పట్టభద్రులకు సంబంధించి 20 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 16,872 పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఉపాధ్యాయులకు పది పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. డివిజన్‌లో మొత్తం 1,301మంది ఓటర్లున్నారని తెలిపారు. ఆర్డీఓ శివయ్య, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, తహసీల్దార్ కుప్పుస్వామి పాల్గొన్నారు.









రొంపిచెర్ల: సిబ్బందితో మాట్లాడుతున్న డీటీ వెంకటరమణారెడ్డి, వి.కోట: బారీకేడ్లు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది, గంగవరం: ఏర్పాట్లను సిద్ధం చేస్తున్న అధికారులు, సదుం: ఎన్నికల సామగ్రితో సిబ్బంది

వాలీబాల్ విజేతలకు బహుమతుల పంపిణీ

బైరెడ్డిపల్లె: బాటగంగమ్మ జాతర సందర్భంగా స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో మూడురోజుల పాటు నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో విజేతలకు శనివారం రాత్రి పూర్వ విద్యార్థులు బహుమతులు పంపిణీ చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో 30 జట్లు నువ్వా-నేనా అంటూ తలపడ్డాయి. విజేతగా నిలిచిన నరశింగాపురం జట్టుకు రూ.30116, రన్నర్‌గా నిలిచిన బైరెడ్డిపల్లె జట్టుకు రూ.20116, మూడోస్థానంలో నిలిచిన వి.కోట జట్టుకు రూ.15116, నాలుగో స్థానంలో నిలిచిన గంగాధర నెల్లూరు జట్టుకు రూ.10116 నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విజేతలకు పూర్వ విద్యార్థులు బైరెడ్డిపల్లె కృష్ణమూర్తి, మొగసాల రెడ్డెప్ప, మధుసూదన్‌రెడ్డి, ప్రవీణ్, కిరణ్‌కుమార్‌రెడ్డి, శ్రీహరిరెడ్డి, ఇబ్రాహీం, విశ్వమోహన్, రవికుమార్, కృష్టారెడ్డి, శివకుమార్, శ్రీధర్, జగదీష్, నౌషాద్, ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.



వాలీబాల్ విజేతలకు బహుమతులు అందజేస్తున్న పూర్వవిద్యార్థులు

14, 15 తేదీల్లో సుగుటూరు గంగమ్మ జాతర

- రెండు రోజులు పూజలు
- మంత్రి పెద్దిరెడ్డి రాక

పుంగనూరు: పట్టణంలో కులమతాలకతీతంగా సుమారు ఎనిమిది శతాబ్దాలుగా జమీందారుల కులదైవమైన సుగుటూరు గంగమ్మ జాతర ఈనెల 14, 15 తేదీలలో రెండు రోజుల పాటు వైభవంగా నిర్వహించనున్నారు. ఏటా జాతరలో అమ్మవారికి సారేను మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ సమేతంగా సమర్పించనున్నారు. రెండు రోజులు పాటు జరిగే ఈ జతరకు కర్ణాటక, తమిళనాడు నుంచి వేలాది మంది రానున్నారు. జాతరలో బంధుమిత్రులతో కలసి విందు భోజనాలతో కాలక్షేపం చేస్తారు.

సుగుటూరు గంగమ్మ చరిత్ర ....

పుంగనూరు జమీందారులు సుగుటూరు వంశస్తులు. వీరు కీలకపాత్ర పోషించారు. పుంగనూరు జమీందారి పాలన పలమనేరు, సదుం, మదనపల్లె వరకు సాగింది. తొలి సారిగా క్రీ.శ.600 సంవత్సరాల నుంచి జమీందారి పాలన ఇటు కర్ణాటక, గుర్రంకొండ వరకు సుగుటూరు వంశస్తులు సుమారు 700 గ్రామాలను తమ పరిధిలో ఉంచుకుని పరిపాలన సాగించారు. సుగుటూరు వంశస్తులైన రణబైరేగౌడు అనే వ్యక్తి తొలి సారిగా కర్ణాటకలో ఉన్న సుగుటూరు ప్రాంతాన్ని పాలించేవారు. అక్కడి నుంచి పుంగనూరులో వచ్చి స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. అప్పటి నుంచి ఏటా జమీందారుల కుల దైవమైన సుగుటూరు గంగమ్మ జాతర జమీందారీల సంప్రదాయ రీతిలో నిర్వహిస్తారు.

జాతర నాలుగు సార్లు జరగలేదు

కర్ణాటకలోని జంగమకోట సుగుటూరులో ప్రారంభమైన సుగుటూరు గంగమ్మజాతర అక్కడ 75 సంవత్సరాలు నిర్వహించారు. అనంతరం బైల్ సుగుటూరులో 150 సంవత్సరాలు, పుంగనూరులో 563 సార్లు జాతర నిర్వహించారు. ఇప్పటికి 788 సార్లు జాతర జరిగినట్లు చరిత్ర చెబుతోంది. టిప్పు సుల్తాన్ వారి పాలనలో రెండు సార్లు, జాతర సమయంలో ఒక జమీందారు యుద్ధంలో చనిపోవడం, మరొకసారి పుంగనూరులో ప్లేగువ్యాధి రావడంతో జాతర ఆపివేసినట్లు తెలుస్తోంది.



సుగుటూరు గంగమ్మ

జాతర ఇలా....

జమీందారుల కుల దైవమైన సుగుటూరు గంగమ్మకు మంగళవారం తొలుత ప్యాలెస్‌లో జమీందారులు విజయరాణెమ్మ, సోమశేఖర్ చిక్కరాయులు, మల్లికార్జున రాయులు, వారి కుటుంబ సభ్యులు పూజలు నిర్వహిస్తారు. అనంతరం పట్టణంలో ఊరేగింపు నిర్వహించి, బుధవారం ఉదయం భక్తుల సందర్శనార్థం ఆలయంలోకి అనుమతిస్తారు. అమ్మవారికి బెస్తవారు, యాదవ కులస్తులు, తోటి కులస్తులు పూజలు ఘనంగా నిర్వహిస్తారు. అలాగే బజారువీధిలో నడివీధి గంగమ్మ, తూర్పు మొగసాలలో గంగమ్మ, బాలాజీ థియేటర్ వద్ద మలారమ్మ గంగమ్మ, మైసూరు బ్యాంకు వద్ద నలగంగమ్మ, బస్టాండ్‌లో విరూపాక్షి మారెమ్మ, నల్లరాళ్లపల్లె వద్ద నలగంగమ్మ, కోనేరు వద్ద బోయకొండ గంగమ్మ, నానాసాహెబ్‌పేటలోని నడివీధి గంగమ్మకు భక్తులు పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అలాగే విరూపాక్షి మారెమ్మను పట్టణంలో పల్లకిలో ఊరేగిస్తారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు వేల సంఖ్యలో తరలివస్తారు. భక్తులు మట్టి కుండలకు మామిడి ఆకు, వేపాకు, పూలు పెట్టి గెరిగెలు తయారు చేసి గెరిగెలను మహిళలు, పురుషులు స్త్రీల వేషధారణతో వచ్చి ఆలయం చుట్టు మూడు ప్రదక్షిణలు చేసి, మొక్కులు చెల్లిస్తారు.